ఎంపిల నోరు నొక్కుతారా?

పదాల నిషేధంపై ప్రతిపక్షాల ఆగ్రహం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

సాధారణంగా వాడుకలో ఉన్న పదాలను కూడా అన్‌పార్లమెంటరీ జాబితాలో చేర్చడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశాయి. ఇది పార్లమెంటు సభ్యులపై గ్యాగ్ ఆర్డర్ లాంటిదని విమర్శించాయి. గ్యాగ్ ఆర్డర్ అంటే పార్లమెంటులో సభ్యులు మాట్లాడే భాష ఇలానే ఉండాలి. ఇంకొక విధంగా ఉండడానికి వీల్లేదంటూ హుకుం జారీ చేయడమే. అన్‌పార్లమెంటరీ పదాల జాబితాను పెంచుకుంటూ పోవడం సభ్యుల భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగకరమని ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ చర్యను కాంగ్రెస్, సిపిఐ(ఎం), టిఎంసి, శివసేన తదితర పార్టీలు వేర్వేరు ప్రకటనల్లో విమర్శించాయి. కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ "ఇప్పుడు పదాలపై నిషేధం విధించారు. రేపు కాషాయ దుస్తులు ధరించినవారికే సభలో ప్రవేశం అని కూడా ఆంక్షలు పెట్టినా ఆశ్చర్య.పోనక్కర్లేదని అన్నారు. "ఇదేం పని విశ్వగురూ?" అని కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేష్ దెప్పి పొడిచారు. ఇది ఎంపీలపై గ్యాగ్ ఆర్డర్ అని టిఎంసి నాయకుడు డెరెక్ ఓబ్రియాన్ వ్యాఖ్యానించారు. ఇది ప్రజల నోరు మూయించడమేని సిపిఎం ఎంపి వి.శివదాసన్ విమర్శించారు. దాదాపు 65 పదాలు నిషేధించడం అత్యంత హాస్యాస్పదమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

పదాలను నిషేధించలేదు : ఓం బిర్లా, లోక్‌సభ స్పీకర్

అన్‌పార్లమెంటరీ పదాలంటూ కొన్ని పదాలను నిషేధిస్తూ లోక్‌సభ సెక్రటేరియట్ విడుదల చేసిన జాబితాలో తీవ్రస్థాయిలో విమర్శలు రావడంతో వెనక్కి తగ్గింది. ఉభయ సభల్లో తాము ఏ పదాన్నీ నిషేధించ లేదని లోక్‌సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా తెలిపారు. ఇలాంటి అన్‌పార్లమెంటరీ పదాలతో కూడిన ఓ పుస్తకాన్ని విడుదల చేశారని, పేపర్లను వృథా చేయొద్దన్న ఉద్దేశంతో వాటిని ఇంటర్నెట్‌లో పెట్టామన్నారు. తామైతే ఏ పదాలను నిషేధించలేదని, తొలగించిన పదాల సంకలనాన్ని తాము విడుదల చేస్తామని ఓం బిర్లా తెలిపారు. "అన్ పార్లమెంటరీ పదాలతో కూడిన 1,100 పేజీలున్న ఆ పుస్తకాన్ని వారు (ప్రతిపక్షాలు) చదివారా? వారు దానిని చదివి ఉంటే ఈ అపోహలు వ్యాప్తి చేసేవారు కాదు. 1954, 1986, 1992, 1999, 2004, 2009, 2010లో ఈ బుక్‌లెట్ విడుదలైంది. 2010 నుంచి వార్షిక ప్రాతిపదికన విడుదలవుతోంది" అని స్పీకర్ పేర్కొన్నారు.

పార్లమెంట్ రికార్డుల్లో 65 పదాల తొలగింపు

- అవినీతి, జుమ్లాజీవి అన్‌పార్లమెంటరీ పదాలే

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛపై దాడి చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం చివరికి పార్లమెంటు సభ్యులు మాట్లాడేటప్పుడు వాడే పదాలనూ నియంత్రించాలని చూసింది. అవినీతి, జుమ్లాజీవి వంటి 65 పదాలను 'అన్‌పార్లమెంటరీ' (పార్లమెంటులో ఉపయోగించకూడని పదాలు) జాబితాలో చేర్చుతూ లోక్‌సభ సెక్రటేరియట్ తాజాపరచిన బుక్‌లెట్ పేరుతో విడుదల చేసింది. దీనిపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా అలాంటిదేమీ లేదని సర్ది చెప్పే యత్నం చేశారు. ఎంపిలపై ఇది గాగ్ ఆర్డరేనని ప్రతిపక్షాలు ఆగ్రహించాయి. ఈ బుక్‌లెట్‌లో అన్‌పార్లమెంటరీ పదాల జాబితాలో జుమ్లజీవి, బాల్ బుద్ధి, కోవిడ్ స్ప్రెడర్, స్నూప్‌గేట్ వంటి 63 పదాలను చేర్చారు. సాధారణంగా ఉపయోగించే సిగ్గు, దుర్వినియోగం, ద్రోహం, అవినీతి, నాటకం, వంచన, అసమర్థుడు వంటివి అన్‌పార్లమెంటరీ జాబితాలో ఉన్నాయి. అవే కాదు, అరాచకవాది, శకుని, నియంతృత్వం, తానాషా, తానాషాహి, జైచంద్, వినాష్ పురుష్, ఖలిస్తానీ, ఖూన్ సే ఖేతీ, ద్రోహ చరిత్ర, నికమ్మ, నౌతంకి, దిండోరా, పిరికివాడు, నేరస్థుడు, మొసలి కన్నీరు, రక్తపాతం,మోసం, చంచాగిరి, పిల్లచేష్టలు, గాడిద, కళ్లజోడు, పోకిరి, కపటత్వం మూర్ఖుడు, బెహ్రీ సర్కార్, లైంగిక వేధింపులు వంటి పదాలను వంటి పదాలు కూడా అన్‌పార్లమెంటరీ కింద చేర్చారు.

అగాధంలోకి రూపాయి

- 1 డాలరు 80 రూపాయలు

న్యూఢిల్లీ : అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ తీవ్ర అగాధంలోకి పడిపోతోంది. ఇటీవలి కాలంలో వరుస రికార్డ్ పతనంతో గురువారం ఏకంగా డాలర్‌తో రూపాయి విలువ 80కి అత్యంత చేరువలోకి జారుకుంది. ఉదయం 79.72 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 79.92కు పతనమై.. తుదకు 79.88 వద్ద ముగిసింది. ఇంతక్రితం ట్రేడింగ్‌తో పోలిస్తే మరో 9 పైసలు విలువ కోల్పోయింది. ఇది రూపాయి చరిత్రలోనే అత్యంత కనిష్ట స్థాయి. దేశ ఆర్థిక వ్యవస్థలో మందగమనం చోటు చేసుకుంటుందనే సంకేతాలతో ఇటీవల దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలను చవి చూస్తున్నాయి. ఇదే క్రమంలో విదేశీ సంస్థాగత మదుపర్లు భారీగా తమ ఈక్విటీలను తరలించుకుపోతున్నారు. మరోవైపు భారత ఎగుమతులు తగ్గడం, దిగుమతులు పెరగడంతో వాణిజ్య లోటు రికార్డ్ స్థాయికి చేరుకుంటుంది. ఈ పరిణామాలు రూపాయి విలువను బలహీనపర్చుతున్నాయి.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Centre, Governerpet, VIJAYAWADA -520002 (A.P)

E PROCUREMENT TENDER NOTICE

The APCRDA invites the following bids and which can be downloaded on AP e-procurement portal as per the scheduled dates stated below.
1) NIT No.07/2022/MAU61-USIOHB(OTH)/1/2022-HB/2nd Call Dt.12-07-2022 "Supply and Delivery of LED Luminaries for all the buildings and for the street poles at AP Secretariat, IGC, Velagapudi." **ECV Rs.19,35,315/-**
2) NIT No.14/2022/MAU61-USIOHB(OTH)/59/2021-HB Dt.12-07-2022 "Supply and Fixing of 12V 200 AH SMF Batteries for 600 KVA UPS installed at the Buildings No.3 and 4. AP Secretariat IGC, Velagapudi. **ECV Rs.28,00,000/-**
The above bids can be downloaded on AP e-procurement portal from **15.07.2022** to **29.07.2022** upto **14.00** Hrs. Due date for submission of Bid **29.07.2022** up to **15.00** Hrs, Technical bid opening **29.07.2022 @16.00** Hrs.
For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in

Sd/- Commissioner, APCRDA, Vijayawada

మెహుల్ చోక్సీపై కొత్త కేసు

ముంబయి : బ్యాంక్‌లను వేల కోట్లకు మోసం చేసి విదేశాలకు పారిపోయిన వజ్రాల వ్యాపారీ మెహుల్ చోక్సీపై సిబిఐ కొత్త ఎఫ్ఐఆర్‌ను నమోదు చేసింది. ఈ ఆర్థిక నేరగాడు కెనరా బ్యాంక్ నేతత్వంలోని కన్సార్టియంను రూ. 55.27 కోట్లకు ముంచినట్లు నూతన కేసులో పేర్కొంది. బెజెల్ జ్యువెలరీకి కెనరా బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రలు వర్కింగ్ క్యాపిటల్‌గా రూ.30 కోట్లు, రూ.25 కోట్లు మంజూరు చేశాయి. ఈ సంస్థలో ప్రధాన ప్రమోటర్లుగా ఉన్న చోక్సీతో పాటు, చేత్నా ఝవేరి, దినేష్ భాటియా, మిలింద్ లిమాయేలతో సహా బెజెల్ జ్యువెలరీ ఫుల్ టైం డైరెక్టర్లపై కూడా కేసు నమోదు చేసింది.

చిత్ర రామకృష్ణ అరెస్ట్

ముంబయి : మనీలాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి (ఎన్ఎస్ఇ) మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) గురువారం అరెస్ట్ చేసింది. అనంతరం ప్రత్యేక సిబిఐ కోర్టులో హాజరుపరిచింది. కోర్టు ఆమెను నాలుగు రోజుల ఇడి కస్టడీకి ఆదేశించింది. చిత్ర రామకృష్ణ, ముంబయి మాజీ పోలీస్ కమిషనర్ సంజయ్ పాండే, ఎన్ఎస్ఇ మాజీ అధిపతి రవి నారాయణ్‌లపై ఇడి మనీలాండరింగ్ నిరోధక చట్టం ప్రకారం కేసును నమోదు చేసింది.

పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గింపు

ముంబయి : మహారాష్ట్రలో కొత్తగా ఏర్పడిన షిండే ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై వ్యాట్‌ను తగ్గించింది. లీటర్ పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గిస్తూ, మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకుంది. ముంబయిలో ప్రస్తుతం లీటర్ పెట్రోల్ రూ.111.35 కాగా, వ్యాట్ తగ్గింపుతో ఇప్పుడది రూ.106.35కి లభించనుంది. రూ.97.28గా ఉన్న డీజిల్.. రూ. 94.28కే లభ్యం కానుంది.

భారత్‌లోనూ మంకీపాక్స్

- కేరళలో తొలికేసు గుర్తింపు

న్యూఢిల్లీ : ప్రపంచంలోని 59 దేశాల్లో విస్తరించిన మంకీపాక్స్ భారత్‌కూ పాకింది. కేరళలోని కొల్లాం జిల్లాలో తొలి కేసును గుర్తించినట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిశాఖ గురువారం ప్రకటించింది. ప్రజారోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవడంలో కేరళ రాష్ట్ర ఆరోగ్య అధికారులకు సహకరించడానికి అత్యున్నత స్థాయి బృందాన్ని ఆ రాష్ట్రానికి పంపినట్లు తెలిపింది. కేరళ వెళ్లే బృందంలో నేషనల్ సెంటర్ ఆఫ్ డిసీజ్ కంట్రోల్ (ఎన్‌సిడిసి)కు చెందిన నిపుణులు, కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, కేరళ ప్రాంతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కార్యాలయ నిపుణులు ఉంటారు. ఇటీవల యుఎఇ నుంచి తిరువనంతపురం ఎయిర్‌పోర్టులో దిగిన వ్యక్తికి మంకీపాక్స్ ఉన్నట్లు నిర్ధారణ అయిందని కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ గురువారం తెలిపారు. బాధితుడు యుఎఇలో మంకీపాక్స్ సోకిన వ్యక్తితో సన్నిహితంగా మెలిగినట్లు మంత్రి చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆరు వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఐరోపా, ఆఫ్రికా దేశాల్లో ఈ వైరస్ వ్యాప్తి అధికంగా ఉంది. మొత్తం కేసుల్లో 80శాతం మంది యూరప్ దేశాల నుంచి వచ్చినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన సంగతి తెలిసిందే.

మీ తప్పుడు ప్రచారం ఆపండి

బిజెపి పై మాజీ ఉపరాష్ట్రపతి హమిద్ అన్సారీ ఆగ్రహం

న్యూఢిల్లీ : పాకిస్తాన్ గూడచారికి దేశ రహస్యాలు అందజేశారంటూ బిజెపి తనపై చేస్తున్న ఆరోపణలను మాజీ ఉపరాష్ట్రపతి హమిద్ అన్సారీ తీవ్రంగా ఖండించారు. బిజెపి ఆరోపణలను 'అబద్ధాల పుట్ట' అని అభివర్ణించారు. పాక్ గూడచారి సంస్థ ఐఎస్ఐకి ఏజెంట్‌గా పనిచేసే ఆ దేశ జర్నలిస్టు నుస్రత్ మీర్జాకు అన్సారీ కీలకమైన రహస్యాలు చేరవేశారని బిజెపి అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా బుధవారం ఆరోపించారు. తనపై బురద చల్లేందుకు బిజెపి ఉద్దేశపూర్వకంగానే ఇటువంటి తప్పుడు ప్రచారం చేస్తోందని అగ్రహం వ్యక్తం చేశారు. తానెప్పుడూ మీర్జాను కలవలేదు. సమాచారాన్ని అందించలేదని ఆయన స్పష్టం చేశారు. 2010 డిసెంబరు 11న తీవ్రవాదంపై ఒక అంతర్జాతీయ సమావేశాన్ని తాను ప్రారంభించాను. ఇది సాధారణ ప్రక్రియ. ఆహ్వానితుల జాబితాను నిర్వాహకులే తయారు చేశారు. తాను ఎన్నడూ అతన్ని ఆహ్వానించడం కానీ, .కలుసుకోవడం కానీ చేయలేదని అన్సారీ.. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు విదేశాంగ మంత్రిత్వ శాఖ ద్వారా విదేశీ ప్రముఖులకు ఉపరాష్ట్రపతి ఆహ్వానం అందజేస్తారని తెలిపారు. ఇరాన్‌లో భారత రాయబారిగా పనిచేస్తున్నప్పుడు కూడా దేశ ప్రయోజనాలకు భంగం కలిగించేలా ప్రవర్తించానని బిజెపి చేసిన ఆరోపణలను అన్సారీ ఖండించారు.

'భారత ప్రభుత్వం వద్ద పూర్తి సమాచారం ఉంటుంది. ఇరాన్‌లో రాయబారిగా పనిచేసిన తరువాత ఐక్యరాజ్య సమితిలో భారత శాశ్వత ప్రతినిధిగా ఎంపికయ్యాను.

అక్కడ నేను చేసిన పనికి దేశ, విదేశాల్లో మంచి గుర్తింపు వచ్చింది' అని అన్సారీ తెలిపారు. 2007 నుంచి 2017 వరకూ అన్సారీ భారత ఉపరాష్ట్రపతిగా పనిచేశారు. అంతకుముందు ఇరాన్‌తో సహా అనేక దేశాల్లో భారత రాయబారిగా పని చేశారు. అన్సారీపై బిజెపి చేసిన ఆరోపణలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది.

యూకో బ్యాంక్ | గారపాడు బ్రాంచి, ఇంటి నెం.2-78/ఎ, గారపాడు, పట్టి చెరుకూరు మండలం, గుంటూరు జిల్లా-522107.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినమా తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది.02.08.2022 శనివారం మ॥ 3.00 గం॥ల** నుండి **సా॥ 4.00** గం॥ల వరకు **యూకో బ్యాంక్** వారి బ్రాంచ్ ఆవరణలో బహిరంగ వేలం చేయబడును. వేలం చేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ వేలం నోటీసు పద్దిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖముగ చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

క్రమ సం	ఋణగ్రహీతల పేర్లు	ఖాతా నెం.	ధరావత్తు మొత్తం	స్థూల బరువు
1)	లేటు ముప్పల శివ శంకర రావు, తండ్రి: పున్నయ్య, ఇ.నెం.40-15/1-19/2, ఫ్లాట్ నెం.జి/ఎ3, రాజశ్రీ రెసిడెన్సీ, బస్తీపేట, విజయవాడ-520010.	33570610006580	రూ.41,000/-	106.80 గ్రాములు
2)	షేక్ నద్దార్ సొహెల్, తండ్రి: జాన్ సాహెబ్, ఇ.నెం.1-49, గారపాడు, వట్టిచెరుకూరు, గుంటూరు-522017.	33570610008678	రూ.5,500/-	13.20 గ్రాములు

నియమ నిబంధనలు : 1) వేలంలో పాల్గొను వారు ధరావత్తు మొత్తము **తేది.02.08.2022**న మధ్యాహ్నం 02.00 గం.లలోపు చెల్లించవలెను. 2) వేలంలో సక్సెస్‌ఫుల్ బిడ్డరు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో అన్‌సక్సెస్‌ఫుల్ బిడ్డరు వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.
గమనిక : వేలం చేయు బంగారు నగల వివరములను **యూకో బ్యాంక్** వారి గారపాడు బ్రాంచి మేనేజర్‌ను అడిగి తెలుసుకొనగలరు.

తేది.14.07.2022 సం/- బ్రాంచి మేనేజర్

ఎట్టకేలకు గొటబయా రాజీనామా

- సింగపూర్‌లో మలి మజిలీ
- అక్కడి నుంచే మెయిల్‌లో రాజీనామా

కొలంబో: దేశాన్ని దివాలా తీయించి, ప్రజల జీవితాలను బుగ్గిపాలు చేసిన ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేయడంతో దేశం వీడి పారిపోయిన శ్రీలంక అధ్యక్షుడు గొటబయా రాజపక్స ఎట్టకేలకు తన పదవికి రాజీనామా చేశారు. మూల్దీవుల్లో తొలి మజిలీ, సింగపూర్‌లో మలి మజిలీ వేసిన ఆయన గురువారం అక్కడి నుంచే తన రాజీనామా లేఖను పంపారు. అక్కడకు చేరుకున్న వెంటనే ఇ మెయిల్ ద్వారా తన రాజీనామా లేఖను స్పీకర్ అబెవర్దనెకు పంపారు. అయితే ఇ మెయిల్ రూపంలో వున్న రాజీనామాను ఆమోదిస్తారా లేదా అనేది ఇంకా తెలియరాలేదు. ఇదిలా వుండగా, ప్రశాంతంగా వుండాల్సిందిగా సైన్యం ప్రజలను కోరుతోంది. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, ప్రాణ, ఆస్తి నష్టం జరిగినా తగు చర్యలు తీసుకునే అధికారం తమకు ఉందని ఆర్మీ తెలిపింది. స్వదేశంలో ప్రజల తిరుగుబాటును తప్పించుకుని మాల్దీవులకు పారిపోయిన 33 గంటల తర్వాత గొటబయా ఆ దేశాన్ని కూడా వీడి సౌదీ ఎయిర్‌లైన్స్ విమానం ద్వారా సింగపూర్ చేరుకున్నారు. సింగపూర్ విదేశాగ శాఖ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. అటు నుంచి సౌదీ అరేబియాకు గొటబయా వెళ్తారని వార్తలొస్తున్నాయి.

ఇది వ్యక్తిగత పర్యటనే!

వ్యక్తిగత పర్యటన కిందే గొటబయాను తమ దేశంలోకి అనుమతించినట్లు సింగపూర్ ప్రభుత్వం తెలిపింది. 'ఆయన రాజకీయ శరణార్థిగాఆశ్రయం ఏమీ కోరలేదు. మేం ఆయనకు ఆశ్రయం ఇవ్వలేదు. సింగపూర్ సాధారణంగా ఆశ్రయం కోరే అభ్యర్థనలను అనుమతించదు.' అని పేర్కొంది. గొటబయా దేశం వీడి పారిపోవడానికి భారత ప్రభుత్వం సహకరించిందన్న వార్తలను మాల్దీవుల్లోని భారత హై కమిషన్ తోసిపుచ్చింది. లాంఛనంగా రాజీనామా అందకపోతే రాజపక్సా ఆ పదవిని ఖాళీ చేసే అవకాశాన్ని పరిశీలిస్తానని స్పీకర్ వ్యాఖ్యానించిన కొద్ది సేపటికే ఇ-మెయిల్ ద్వారా రాజీనామా లేఖ అందింది. రాజపక్సాకు ఆతిథ్యమివ్వాలన్న మాల్దీవుల ప్రభుత్వ నిర్ణయంపై మాల్దీవుల ప్రతిపక్షాలతో పాటు శ్రీలంక ప్రజలు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. ఆయనకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. దీంతో గొటబయా మాల్దీవులను వీడి సింగపూర్‌కు చేరారు. మొదట అమెరికా పారిపోయేందుకు యత్నించారు. అమెరికా వీసా ఇవ్వనిరాకరించడంతో ఆ యోచన విరమించుకున్నారు.

విక్రమ్ సింఘె తప్పుకో!

గొటబయాతోబాటు, విక్రమసింఘె కూడా తప్పుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు. యుఎన్‌పి తరపున ఏకైక ఎంపీగా ఉన్న విక్రమ్ సింఘెను గొటబయా తాత్కాలిక అధ్యక్షుడిగా నియమించారు.రాజపక్సెకు తొత్తుగా వ్యవహరిస్తూ, అధికారంపై యావతో దేశవ్యాపితంగా ఎమర్జెన్సీ విధించిన విక్రవ్ సింఘెపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. 'వారు దేశాన్ని అమ్మేశారు, మంచి వ్యక్తికి అధికారాన్ని అప్పగించే వరకు పోరాటాన్ని ఆపేది లేదు.' అని మాలిక్ పెరెరా అనే ఆందోళనకారుడు వ్యాఖ్యానించారు. గురువారం ఉదయానికి పార్లమెంట్ చుట్టుపక్కల ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారింది. అక్కడకు దారి తీసే మార్గాల్లో పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ప్రవేశ మార్గానికి ఎదురుగా గల పార్క్‌లో పలువురు ఆందోళనకారులు మకాం వేశారు. మరోవైపు నెమ్మదిగా సాధారణ జన జీవనం నెలకొంటోంది. చాలావరకు దుకాణాలు తెరిచారు. బుధవారం నాటి ఆందోళనలు, నిరసనల్లో ఒక వ్యక్తి మరణించగా, 84మంది గాయపడ్డారని పోలీసులు తెలిపారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
మెటీరియల్స్ సరఫరా

టెండరు నెం. 30225351 తేదీ: 12.07.2022
పని పేరు: RDSO స్పెసిఫికేషన్ నెం. TM/SM/OTT/320 తేదీ. 28.01.09 ప్రకారం ఆఫ్ ట్రాక్ బై ట్యాంపర్ (పవర్ ప్యాక్ వెర్షన్) సెట్. ఆఫ్ ట్రాక్ ట్యాంపర్ సెట్ 2 పక్కింపస్, కలిగినది ఒక్కొక్కటి 1500 వాట్స్‌తో వెలయబుల్ ఇంపాక్ట్ స్ట్రీ సింక్రబుల్ కాంపక్షన్ 4-16. BJ. 2 ట్యాంపింగ్ టూల్స్ 600 MM పొడవు మల్టీ పొజిషనింగ్ లైట్ వెయిట్ 10.1 కిలోగ్రా ఎలక్ట్రికల్ ఆపరేటెడ్ PM 1 సెంబరు గ్యాసోలైన్ ఆపరేట్డ్ పవర్ (ఇంజన్) 5KW జనరేటర్, 230V కాంపాక్ట్ వీల్ బ్రాంటెడ్ ట్యుబులర్ మెనో రైల్ పైప, 12M కేబుల్, 2 సెంబర్లు కరిగే చెవి రక్షణ సురక్షితా ఉపకరణములు, 2 జతలు గ్లవుకేలు, 2 సెంబర్లు కళ్ళజోళ్ళు (గ్లాగుల్స్). పరిమాణం: 15 సెట్లు RITES వారిచే తనిఖీ.
సూచన: మెటీరియల్ 30 దినములలోగా సరఫరా చేయాలి.
టెండరు తెరచు తేదీ మరియు సమయం: **04.08.2022**న **1500** గంటలకు
పూర్తి వివరములు మరియు టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ మెటీరియల్స్ మేనేజర్, వాల్తేరు
PR-289/N/22-23

ఈస్ట్ కోస్ట్ రైల్వే
ఇ-టెండరు ప్రకటన నెం. ETCECONIIVSKP 2022066, తేది. 08.07.2022
పని పేరు: కోరాపుట్-సింగపూర్ రోడ్ డబ్లింగ్ ప్రాజెక్టు-ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్, KR లైను పైన లక్ష్మీపూర్ రోడ్, సింగారం మరియు టీకిలి స్టేషన్లు మధ్య స్టేషన్ భవనములు, సర్వీసు భవనములు, స్టాఫ్ క్వార్టర్లు, అప్రోచ్ రోడ్లు, సర్కులేటింగ్ ఏరియా, ఫ్లాట్ ఫారంలు, ఫ్లాట్ ఫారం షెల్టర్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జీలు, ప్రయాణీకుల సౌకర్యపు పనులు యొక్క మిగులు పనులు మరియు సంబంధిత పనులు నిర్వర్తించుట మరియు టీకిలి మరియు సింగపూర్ రోడ్ స్టేషన్లు మధ్య సెక్షన్ నందు IB గుమటీలు నిర్మించుట.
సుమారు పని విలువ: ₹ 2074.88 లక్షలు, బయానా: ₹11,87,500/-, పని పూర్తి చేయు కాలం: 15 (పదిహేను) నెలలు
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 08.08.2022న 1200 గంటలకు
ఇందుకు సంబంధించిన మాన్యువల్ అర్హత ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / హ్యాండ్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, పత్రాలందోటి అందుబాటు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ అర్హత చెల్లుబాటు కాకపోగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.
పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.
సూచన: ఈ టెండరునకు ఏదైనా మార్పులు /సవరణ జారీ చేయబడినచో తెలుపు కొరకు టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందు వెబ్‌సైట్ మరొకసారి చూడవలసినదిగా టెండరుదారులకు కోరుచున్నాము. టెండరుదారులు /బిడ్డర్స్ క్లాస్-III డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్ కలిగి ఉండాలి మరియు IREPS పోర్టల్ నందు తప్పక రిజిస్ట్రీ అయ్యి ఉండాలి. రిజిస్ట్రీ టెండరుదారులు/బిడ్డర్స్ మాత్రమే ఇ-టెండరింగ్ నందు పాల్గొనవలెను.
టెండరుదారుల సూచనలు అన్నింటిని టెండరుదారులు జాగ్రత్తగా చదవాలి మరియు అన్ని సూచనలు, చెక్ లిస్టులు, టెండరు డాక్యుమెంట్ యొక్క టెండరు ఫారం (రెండవ షీటు) చాప్టర్-2 పట్టిక-I నందలి పేరా-3.1 (అదనపు చెక్ లిస్టులు)తోసహా అన్నింటిని సమ్మతించినట్లు నిర్ధారించాలి, పట్టిక-B, G & G1 పరిశీలించాలి మరియు చార్జర్డ్ అకౌంటెంట్ చేత సంతకం చేయించి రాకలు చేయాలి.
చీఫ్ లక్ష్మీపబ్లిక్ ఆఫీసర్ (Con), భువనేశ్వర్
PR-54/CF/22-23

రెండో రౌండ్‌లోనూ రిషి సునాక్‌దే పైచేయి

లండన్ : బ్రిటన్ ప్రధాని పదవికి అధికార టోరీ పార్టీలో జరుగుతున్న పోటీలో మాజీ ఆర్థిక మంత్రి, బ్రిటన్ సంతతికి చెందిన రిషి సునాక్ రెండో రౌండ్‌లోనూ పైచేయి సాధించారు. సునాక్ 101 ఓట్లతో అగ్ర స్థానంలో నిలవగా, అతి తక్కువగా 27 ఓట్లు వచ్చిన అటార్నీ జనరల్ సుయెల్లా బ్రావెర్మన్ పోటీ నుండి వైదొలిగారు. 83 ఓట్లతో వాణిజ్య శాఖ జూనియర్ మంత్రి పెన్నీ మార్డంట్ రెండో స్థానంలో వుండగా, విదేశాంగ కార్యదర్శి లిజ్ ట్రాస్‌కు 64ఓట్లు వచ్చాయి. మరో ఎంపి టామ్ తుగెన్‌దట్‌కు 32ఓట్లు రాగా, కెమి బాడెనోక్‌కు 49ఓట్లు వచ్చాయి. రెండో రౌండ్‌లో 30ఓట్లు రావాల్సి వుంటుంది. తన పట్ల ఆదరణ చూపిస్తున్న మద్దతుదారులకు రిషి సునాక్ కృతజ్ఞతలు తెలియచేశారు. "ఈ దేశానికి సేవ చేయడం కోసం అన్నీ ఇవ్వడానికి సిద్ధంగా వున్నాను. మనందరం కలిసి విశ్వాసాన్ని పునరుద్ధరించాల్సి వుంది. మన ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించాల్సి వుంది. ఈ దేశాన్ని ఏకతాటిపై నిలపాల్సి వుంది." అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. తాను అధికారం చేపడితే, అధిక ద్రవ్యోల్బణాన్ని కట్టడిచేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. ఈ నెల 21కల్లా బరిలో ఇద్దరు మిగలాల్సివుంది. ఆ తర్వాత విస్తృత పోలింగ్‌లో ఆ ఇద్దరిలో ఒకరిని కన్జర్వేటివ్‌నేతగా ఎన్నుకుంటారు. సెప్టెంబరు 5న ఫలితాలు ప్రకటిస్తారు.

హైకోర్టు జడ్జి, న్యాయవాదులపై కోర్టు ధిక్కార చర్యలకు నో

న్యూఢిల్లీ : సస్పెండ్ అయిన బిజెపి నేత నూపుర్ శర్మపై మౌఖికంగా వ్యాఖ్యలు చేసినందుకు సుప్రీంకోర్టును విమర్శించిన ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి ఎస్.ఎన్.ధింగ్రా, మరో ఇద్దరు సీనియర్ న్యాయవాదులపై క్రిమినల్ ధిక్కార చర్యలు చేపట్టడానికి అటార్నీ జనరల్ కెకె వేణుగోపాల్ తిరస్కరించారు. జస్టిస్ ధింగ్రా, సీనియర్ న్యాయవాదులు అమన్ లేఖి, కె.రామకుమార్‌లు చేసిన ప్రకటనలు "విచారణపై చేసే న్యాయమైన వ్యాఖ్యల పరిధిలో" వున్నాయని వేణుగోపాల్ పేర్కొన్నారు. వారి ప్రకటన విషపూరితమైన దాడిగా ల